ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.10.07.2025 సమయం.1310 గంటలు

ముఖ్యాంశాలు

1. హైదరాబాద్‌లో బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ కేసులో టాలీవుడ్ సినీ తారలు, ఇతర ప్రముఖులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ – (ఈడి) అధికారులు కేసులు నమోదు చేశారు.
2. సంగారెడ్డి జిల్లా పాశమైలారం సిగాచి పరిశ్రమ ప్రమాద ఘటనలో జాడ తెలియని ఎనిమిది మంది మరణించినట్లు నిర్ధారించి, వారి కుటుంబాలకు ప్రభుత్వం 15 లక్షల రూపాయల వంతున తక్షణ సహాయం అందజేసింది.
3. రాష్ట్రంలో విత్తన కంపెనీల నియంత్రణకు కొత్త విత్తన చట్టం త్వరలో రాబోతోందని వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి చెప్పారు.
4. రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడవచ్చని వాతావరణ శాఖ తెలిపింది.

ఈడి దాడులు

హైదరాబాద్‌లో బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ కేసులో టాలీవుడ్ సినీ తారలు, ఇతర ప్రముఖులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు కేసులు నమోదు చేశారు. టాలీవుడ్ నటీనటులు విజయ్ దేవరకొండ, రానా, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మితో సహా 29 మంది సినీ ప్రముఖుల నివాసాలల్లో, సినిమా సంస్థల్లో ఈడి దర్యాప్తు చేస్తోంది. నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన వ్యవహారంలో సినీ ప్రముఖుల నుంచి టీవి యాంకర్లు, టీవీ నటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల వరకూ ఇప్పటికే రాష్ట్ర పోలీసులు కేసులు నమోదు చేశారు. కాగా, హైదరాబాద్, సైబరాబాద్ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడి ఈ కేసు దర్యాప్తు చేపట్టింది.

పిటిసి హైదరాబాద్

సిగాచి మృతులు

సంగారెడ్డి జిల్లా పాశమైలారం సిగాచి పరిశ్రమ ప్రమాద ఘటనలో ఎనిమిది మంది జాడ తెలియడం లేదని అధికారులు తెలిపారు. వారు అగ్ని ప్రమాదంలో కాలి బూడిదై ఉంటారని అనుమానిస్తున్నారు. ఈ ప్రమాదంలో 44 మంది మరణించినట్లు నిర్ధారణ అయిందని, 8 మంది మృతదేహాల ఆచూకీ లభించలేదని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య తెలిపారు. గాయపడిన 14 మందికి వివిధ ఆసుపత్రులలో మెరుగైన చికిత్స అందజేస్తున్నట్లు తెలిపారు. అయితే ఆ 8 కుటుంబాలకు తక్షణ సహాయం కింద 15 లక్షల రూపాయల వంతున అందజేశారు. మూడు నెలల తరువాత మిగతా ప్రక్రియ పూర్తి చేస్తామని, కేంద్ర, రాష్ట్ర హోంశాఖలతో సంప్రదింపులు జరిపి, తుది నిర్ణయం తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ బాధిత కుటుంబ సభ్యులకు వివరించారు.

పీటీసీ....సంగారెడ్డి

విత్తనచట్టం

రాష్ట్రంలో విత్తన కంపెనీల నియంత్రణకు కొత్త విత్తన చట్టం త్వరంలో రాబోతోందని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి తెలిపారు. తమ కమిషన్, వ్యవసాయ శాఖ సంయుక్తంగా ఈ చట్టాన్ని రూపొందిస్తున్నాయని ఆయన నిన్న హైదరాబాద్ లో చెప్పారు. ఆదర్శరైతు వ్యవస్థను పునరుద్ధరిస్తున్నట్లు కూడా ఆయన చెప్పారు. ప్రతి గ్రామానికి ఒక ఆదర్శరైతును ఎంపిక చేస్తారని, వారి ద్వారా ప్రభుత్వ పథకాలు అమలవుతాయని తెలిపారు. రాష్ట్రంలో ఏ రైతుకు కష్టం వచ్చినా ఆదుకునేందుకు రైతు కమిషన్ అందుబాటులో ఉంటుందని కోదండరెడ్డి చెప్పారు. ములుగు జిల్లాలో మొక్కజొన్న విత్తన ఉత్పత్తిలో మోసాలు జరిగినట్లు తెలిసిన వెంటనే తమ కమిషన్ విచారణ చేపట్టి, 671 మంది బాధిత గిరిజన రైతులకు నష్టపరిహారం కింద 4 కోట్ల రూపాయలు అందచేసినట్లు గుర్తు చేశారు.

డెస్క్

అమిత్ షా

కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రేపు హైదరాబాద్ కు వస్తున్నారు. గచ్చిబౌలిలోని జిఎంసి బాలయోగి ఇండోర్ స్టేడియంలో నిర్వహించే రాజభాష స్వర్ణోత్సవాల్లో పాల్గొంటారని కేంద్ర మంత్రిత్వ శాఖ రాజభాష విభాగం ఒక ప్రకటనలో తెలిపింది.

డెస్క్

రహదారులు

రాష్ట్రంలో హైబ్రీడ్ యాన్యుటీ మోడల్ (హ్యామ్) రహదారుల నిర్మాణంతో రహదారుల సమస్య సగం తగ్గుతుందని రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మండల, జిల్లా కేంద్రాలకు అనుసంధానంలో ఇవి కీలకపాత్ర పోషస్తాయని, జాతీయ రహదారుల నిర్మాణంలో మాదిరిగానే నాణ్యతా ప్రమాణాలనే ఇక్కడ కూడ పాటిస్తున్నామని చెప్పారు. జాతీయ రహదారి-65 పురోగతితో పాటు ఇతర రహదారుల పనితీరును నిన్న

హైదరాబాద్ లో సమీక్షించారు. అర్బన్, సమీ అర్బన్, రూరల్ క్లస్టర్లుగా విభజించి రహదారు లను నిర్మిస్తున్నట్లు చెప్పారు.

డెస్క్

తుమ్మల హెచ్చరిక

రాష్ట్రంలో యూరియా పంపిణిలో అవకతవకలకు పాల్పడే డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, అధిక ధరలకు విక్రయించినా, ఇతర ఎరువులతో ముడిపెట్టి అమ్మేందుకు యత్నించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎరువుల పంపిణీపై ఆయన నిన్న హైదరాబాద్ లో సమీక్షించారు. రైతులు అవసరం మేరకే ఎరువులు కొనుగోలు చేయాలని కోరారు.

డెస్క్

**BREAK**

ఆకాశావాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

గురుపూర్ణిమ

వ్యాసుడి జయంతిని పురస్కరించుకొని ఈ రోజు గురుపూజోత్సవాన్ని జరుపుకుంటున్నారు. గురువులను, గురు సమానులను సత్కరించుకోవడంతో పాటు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులు వేకువ జాము నుంచే ఆలయాలకు వస్తున్నారు.

కరీంనగర్-గురుపూర్ణిమ

కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా దత్తాత్రేయ ఆలయాలతో పాటు  సాయిబాబా మందిరాల్లో గురు పౌర్ణమి వేడుకలు నిర్వహిస్తున్నారు. కరీంనగర్ నగరంలోని ఉదయం నుంచే సాయిబాబా మంగళ స్నానాలు, హారతులు,విశేష అలంకరణ చేయడంతో పాటు అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పీటీసీ...కరీంనగర్

నాగర్‌కర్నూల్ జిల్లా

నాగర్ కర్నూలు జిల్లాలో  గురుపౌర్ణమి వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకుంటున్నారు. దత్తాత్రేయ, సాయిబాబా ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

పీటీసీ...నాగర్ కర్నూలు

వరంగల్-గురుపూర్ణిమ

వరంగల్ లోని భద్రకాళీ అమ్మవారు గురు పౌర్ణమి సందర్భంగా శాకంబరి దర్శనం ఇస్తున్నారు.  వివిధ కూరగాయల  అలంకరణతో అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు వేకువ జాము నుంచే దర్శించుకుంటున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఆలయ అధికారులు మౌలిక వసతుల కల్పనతో పాటు భద్రతా ఏర్పాట్లు చేశారు.

పీటీసీ...వరంగల్

రాజన్న – గురుపౌర్ణమి

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా గురు పౌర్ణమి వేడుకలను జరుపుకుంటున్నారు. వివిధ ఆలయాలు, సాయిబాబా మందిరాల్లో పూజలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్.ఎల్.ఏ ఆది శ్రీనివాస్ వేములవాడలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలు చేప్టటారు.

పిటిసి రాజన్న సిరిసిల్ల

నిర్మల్ యూరియా

నిర్మల్ జిల్లాలో 7 వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని , వచ్చే రెండు నెలల్లో మరో 18 వేల మెట్రిక్ టన్నులు వచ్చే అవకాశం ఉందని రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ తెలిపారు. దీనిపై ఆయన ఆకాశవాణితో మాట్లాడుతూ.....

.........బైట్........

పీటీసీ...నిర్మల్ జిల్లా.

దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలు

దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు దివ్యాంగుల సహకార సంస్థ ఛైర్మన్ వీరయ్య తెలిపారు. గ్రామానికి ఒకటి చొప్పున 18 వేల గ్రామాల్లో వీటిని ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఒక్కో సంఘంలో కనిష్ఠంగా ఐదుగురు, గరిష్ఠంగా 20 మంది సభ్యులు ఉంటారని తెలిపారు. 18 ఏళ్లలోపు పిల్లల తరపున వారి తల్లి దండ్రులు సభ్యులుగా ఉంటారని వివరించారు. గతంలో ఏర్పడిన సంఘాలను పునరుద్ధరించాలని, గుర్తింపు పొందిన సంఘాలకు రివాల్వింగ్ ఫండ్ ఇవ్వాలని నిర్ణయించినట్లు వీరయ్య తెలిపారు.

డెస్క్

ప్రధాని పథకాలు

నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలు పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రానికి చెందిన మొగుళ్ల శ్రీహరి ఆకాశవాణితో మాట్లాడుతూ, ప్రతినిధి రాచర్ల లక్ష్మీనారాయణ తో మాట్లాడుతూ.....

.........బైట్........

పీటీసీ.... రాజన్న సిరిజిల్ల

సాగర్ వరద నీరు

ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నాగార్జున సాగర్ లో వరద నీరు పెద్ద ఎత్తున చేరుతోంది. ఎగువన ఉన్న సుంకేసుల, జూరాల ప్రాజెక్టుల నుంచి శ్రీశైలానికి లక్షా 75వేల క్యూసెక్కుల నీరు వస్తుండటంతో విద్యుత్ ఉత్పత్తితో పాటు, పోతిరెడ్డిపాడు, శ్రీశైలం గేట్ల ద్వారా దాదాపు అంతే మొత్తంలో నీటిని దిగువకు వదులుతున్నారు. దీంతో నాగార్జున సాగర్కు వివిధ మార్గాల ద్వారా లక్షా 24వేల క్యూసెక్కుల వరద నీరు వస్తుండటంతో సాగర్ నీటిమట్టం 540 అడుగులకు చేరింది. ఈ జలాశయం నుంచి ఎడమ కాలువకు, హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం మొత్తంగా 4 వేల 7 వదంల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

పీటీసీ...నల్గొండ

భారీ వర్షం- ఆసిఫాబాద్

ఆసిఫాబాద్ జిల్లాలో గత రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షానికి ఆసిఫాబాద్, వాంకిడి, తిర్యాని, జైనూర్ మండలలోని పలు వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి.

పీటీసీ...ఆసిఫాబాద్

వాతావరణం

రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల్లో కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడవచ్చని వాతావరణ శాఖ తెలిపింది.

**CLOSING**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం.. తిరిగి సాయంత్రం 6 గంటల 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.